# సన్మానం

## మల్లిక్

ఆ గదిలో నిశ్శబ్దం....

వాళ్ళు ముగ్గురూ అతనివంక ఆతృతగా చూస్తున్నారు.

అతను కుర్చీలో కొద్దిగా కదిలాడు.

వాళ్ళు ముగ్గురూ తమ తమ కుర్చీల్లో ముందుకు వంగారు— ఏం సమాధానంచెప్తాడో విందామని.

అతను గొంతు సవరించుకున్నాడు.

"నిజం చెప్పాలంటే.... నాకు ఈ సన్మానాలూ అవీ అంటే యిష్టం లేదండీ...."

ఆ ముగ్గురిలో ఒక వ్యక్తి అందుకున్నాడు.

"మీరు అలా అంటే ఎలాగండీ?.... డబ్బిచ్చి సన్మానం చేయించుకుంటున్న ఈ రోజుల్లో సన్మానంచేస్తామంటూముందుకువచ్చిన మమ్మల్ని నిరాకరించడం మాకు నిజంగా చాల ఆశ్చర్యంగా ఉంది. అది మీ నిరాడంబరతకు నిదర్శనంకావచ్చు....కానీ మీరు మాకోర్కెను మన్నించాలి."

అతను వెంకట్రావు. కళామండలి సంస్థకు ప్రెసిడెంటు. అతని కూడా ఉన్న మిగతా ఇద్దరూ చలపతి, గోవిందరావులు. మొదటి వాడు సెక్రటరీ, రెండవవాడు ట్రెజరర్. వాళ్ళ సంస్థ అయిన కళామండలి తరపున ఆయన్ని సన్మానించాలని నిర్ణయించుకుని ఆయన అంగీకారం కోసం వచ్చారు.

ఆయన పేరు రవీంద్ర. మంచి రచయిత.

"సాహిత్యానికి సేవ చేస్తున్నవారిని సన్మానించాలనే మీ నిర్ణయం ఉన్నతమైనదే...కానీ నా కంటే మహా మహా రచయితలు ఎందరో ఉండగా వారిని కాదని నేను సన్మానాలు అందుకోవడం ఎంతవరకూ సబబు అని ఆలోచిస్తున్నాను...." అన్నాడు రవీంద్ర.

"మీరు ఎంతో ఉత్తములు కనుక అలా అంటున్నారు.... అదే వేరే వాళ్ళయితే నాకంటే మహా రచయిత లేడు అన్నట్లు మాట్లాడేవారు...." అని రవీంద్రని అభినందించాడు చలపతి.

"మీతో మాట్లాడిన ఈ కాస్సేపటిలో మాకు మీమీద గౌరవం ఇంకా పెరిగింది. మీరు సన్మానాలకీ, సత్కారాలకీ ఎంతవరకూ తగునో అది ప్రజలు నిర్ణయిస్తారు. ఈ మధ్య పత్రికల్లో మీరు వ్రాస్తున్న సీరియల్ నవలలు ఒక్కొక్కటీ ఒక్కో మణిపూస. మీ కలంతో నవలా సాహిత్యాన్ని ఒక క్రొత్త మలుపు త్రిప్పారు...." అన్నాడు ప్రెసిడెంటు వెంకట్రావు.

"మీ నవలలంటే ప్రజలకి ఎంత యిష్టమో మీ చుట్టూ తిరిగే పబ్లిషర్లకి తెలుసు...."

"మీ నవల సీరియల్‌గా పడితే పత్రిక సేల్సు పెరగాల్సిందే...."

"మీది ప్రత్యేకమైన శైలి... అది ఒకరికి వచ్చేదికాదు...."

"ఇతివృత్తం ఎన్నికలో మీకు మీరే సాటి...."

"ఆపండాపండి....మీ పొగడ్తలు చాలు.... చిరునవ్వు నవ్వాడు రవీంద్ర. "నాకు సన్మానాలూ, సభలూ అంటే ఎందుకో ఇబ్బందిగా ఉంటుంది...."

"మా కోసం మీరు ఈ ఇబ్బందిని భరించాలి....ప్లీజ్...మేము మీ అభిమానులం.... మీ రచనలు ఒక్కటికూడా విడవకుండా చదువుతాం....మీ మీద మాకున్న యిష్టాన్ని మీకు సన్మానం చేయడం ద్వారా తెలియజెయ్యాలని అనుకుంటున్నాం...." అన్నాడు గోవిందరావు.

"మీకు నా మీద ఉన్న యిష్టం నాకు తెలిసింది....ఇంక సన్మానం ఎందుకూ?...."

"లేదండీ....మీకు ఏదైనా సత్కారం ఘనంగా చేస్తేగానీ మాకు తృప్తి ఉండదు. ప్లీజ్......మీ అభిమానుల కోసమైనా మీరు ఒప్పుకుని తీరాలి...."

"కాదనకండీ.... ప్లీజ్..."

"ఊ అనండి సార్...."

ముగ్గురూ రవీంద్రని అలా అరగంటనుండీ మొగమాటపెట్టేస్తున్నారు.

రవీంద్ర కొన్ని క్షణాలు ఆలోచనలో పడ్డాడు.

ఒకసారి దీర్ఘంగా నిట్టూర్చి "ఊ" అన్నాడు.

"థాంక్సండీ..."

రవీంద్రకి నమస్కరించి ముగ్గురూ లేచి నిలుచున్నారు.

* * *

ఆదివారం

సాయంత్రం 6 గంటలు

రవీంద్రభారతిలో...

స్టేజి అంతా పూలతో అలంకరించబడి ఉంది. స్టేజిమీద రవీంద్ర కూర్చుని ఉన్నాడు. అతనికి ఎడమ ప్రక్కగా మంగళవాద్యాలు మ్రోగుతున్నాయి.

మంత్రిగారు మందగమనంతోవచ్చి రవీంద్రకు శాలువ కప్పారు.

హాలంతా చప్పట్లు మ్రోగాయి.

క్లిక్....క్లిక్....క్లిక్...

మంత్రిగారు రవీంద్రకు శాలువ కప్పి

ఇది రాకెట్ యుగం ఎక్కడ చూసినా స్పీడ్ మన జీవితంలో స్పీడ్ పెరిగిపోయింది ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా ఉంటారు....తాపీగా కళను ఆస్వాదించేవాళ్ళు రోజురోజుకూ కరువైపోతున్నారు. కళకు ఉన్న విలువలు తరిగిపోతున్న ఈ తరుణంలో సంస్థను స్థాపించాము.

తుండగా పత్రికల ఫోటోగ్రాఫర్ల కెమెరాల ఫ్లాష్‌లు ధగేల్‌మంటూ వెలిగాయి. ఆ ఫోటోలు మర్నాడు అన్ని పత్రికలలో వస్తాయి. రవీంద్ర గురించి కాకపోయినా మంత్రిగారి గురించైనా ఆ ఫోటోలు పత్రికల్లో ప్రచురణ కాకతప్పదు.

అంతేకాదు....

ఆ సన్మాన సభని టీ.వీ. కూడా కవర్ చేస్తుంది. మళ్ళీ రవీంద్ర గురించి కాకపోయినా మంత్రిగారి గురించైనా....

శాలువా కప్పేటప్పుడు మంత్రిగారు టీ వీ. కెమెరాకి ఒక యాంగిల్ పడేశారు.

మంత్రులు ఎక్కడికి వెళ్తే టీ.వీ. వాళ్ళు అక్కడికి వెళ్ళి కవర్ చేస్తుంటారు కాబట్టి కెమేరాకి యాంగిల్ పారేయడం మంత్రిగారికి బాగా అలవాటు అయిపోయింది.

తరువాత—సన్మానం సందర్భంగా ప్రచురించిన సావనీర్‌ని మళ్ళీ కెమేరాలకి నవ్వులూ యాంగిల్సూ పడేస్తూ మంత్రిగారు ఆవిష్కరించారు.

హాలంతా మళ్ళీ చప్పట్లు.

ఆ సావనీర్‌నిండా రవీంద్ర గురించి నగరంలోని ప్రముఖులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, వ్యాసాలూ ఉన్నాయి. రవీంద్ర గుండె సంతోషంతో పొంగిపోయింది.

"ఇప్పుడు గౌరవనీయులైన మంత్రివర్యులు రచయిత రవీంద్రగారి గురించి మాట్లాడతారు"

మైకులో అనౌన్స్‌మెంటు వినబడింది.

మంత్రిగారు మైకు అందుకుంటూ చేతులేపి దగ్గరకు లాక్కున్నారు.

"మహాజనులారా... ఈ సభకి నన్ను అధ్యక్షుడిగా పిలిచినందుకు చాల సంతోషిస్తున్నాను. ఎందుకంటే సాహిత్యం అంటే నాకు చాల యిష్టం .... రచయితలన్నా, కవులన్నా కూడా మరీ మరీ యిష్టం. అందుకే రచయిత అయిన.. రచయిత అయిన....రచయిత అయిన...."

వెనక్కు తిరిగి బుర్ర గోక్కున్నారు మంత్రిగారు ఎవరో అందించారు.

"ఆ....రచయిత అయిన రవీంద్రగారి సన్మానానికి పిలవడం నాకెంతో ఆనందంగా ఉంది....ఈ సన్మానం ఆయనకాదు....నాకే చేసినంత యిదిగా....ఎంతో అదిగా...చాల యిదిగా ఉందని మనవిచేసుకుంటున్నాను...."

హాలంతా చప్పట్లు.

"...మరి మనలో చాలమందికి బిర్యాని అంటే యిష్టం ఉండొచ్చు...కాని బిర్యానీ వండటం రాకపోవచ్చు. అట్లాగే నాకు సాహిత్యం అంటే చాల యిష్టం—కానీ సాహిత్యం గురించి ఏమీ తెలీదు..."




చప్పట్లు....

"కాబట్టి మహాజనులారా .... ఇంతటితో నా ఉపన్యాసం ముగిస్తున్నాను నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన....ఆహ్వానించిన....ఆహ్వానించిన...."

"మళ్ళీ వెనక్కు తిరిగి బుర్ర గోక్కున్నారు మంత్రిగారు. ఎవరో మళ్ళీ అందించారు.

"ఆ....ఆహ్వానించిన కళామండలి వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను...."

హాలంతా మళ్ళీ చప్పట్లతో మారుమ్రోగింది.

"తరువాత కళామండలి సెక్రటరీ అయిన చలపతి రవీంద్ర గురించి రెండు మాటలు మాట్లాడతారు".

వలికునకు సత్కారం ....

ఇది రాకెట్ యుగం. ఎక్కడచూసినా స్పీడ్. మన జీవితంలో స్పీడ్ పెరిగిపోయింది. ఎవరి పనుల్లో వాళ్ళు బిజీగా ఉంటారు... తాపీగా కళను ఆస్వాదించేవాళ్ళు రోజురోజుకూ కరువైపోతున్నారు. కళలకు ఉన్న విలువలు తరిగిపోతున్నాయి. ఈ తరుణంలో కళకు ఇంతో అంతో సేవచేసే ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించాము. సాహిత్యం, చిత్ర లేఖనం, నృత్యం, నటన మొదలైన రంగాల్లో కృషిచేస్తున్న వారిని సన్మానించాలన్నది మా కళామండలిముఖ్యోద్దేశాలలో ఒకటి. సాహిత్య రంగంలో ఎవరిని సన్మానించాలి అని అనుకోగానే వెంటనే రవీంద్రగారి పేరే మా మనసుల్లో మెదిలింది..."

"అవును...ఆయన సాహిత్యానికిచేసినసేవ అపారమైనది. ఇంకా ఆయన భవిష్యత్తులో ఎంతోచేస్తారుకూడా. రవీంద్రగారి నవలలు చదవని ఆంధ్రుడు ఉండడు అంటే అతిశయోక్తి కాదు. ఆయన ఒక్కో నవల ఒక్కో అద్భుతం.....పొగత్రాగనివాడు దున్నపోతై పుడ్తాడో పుట్టడోగానీ రవీంద్రగారి నవలలు చదవనివాడు మాత్రం తప్పకుండా మరో జన్మలో దున్నపోతై పుడ్తాడు (జనం చప్పట్లు నవ్వులు........) రవీంద్రగారి కలానికున్న పదును ఆంధ్రదేశంలో ఎంతమంది రచయితల కలాలకి ఉంది ?....ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి...ఆశైలి అనితరసాధ్యం....ఆయన...."

అలా ఒక పావుగంటసేపు చలపతి రవీంద్రని ఆకాశానికి ఎత్తేస్తూ ఉపన్యసించాడు తరువాత మరికొంతమంది రవీంద్రనీ, ఆయన రచనలనీ అమితంగా పొగుడుతూ ఉపన్యసించారు.

ఉపన్యాసాలు అయినతరువాత వరుసగా ఒకరి తరువాత ఒకరు రవీంద్ర మెడలో



## పడిపోయారు !

డాక్టరు పరమానందానికి ఫోనొచ్చింది.

"డాక్టర్, మా నాన్న ఈ రోజు పత్రిక చూస్తూ ఎందుకో స్పృహ తప్పి పడిపోయారు. మీరు వెంటనే రావాలి"

"పత్రిక చూస్తూ పడిపోవడమా ! అదేమిటి !" ఆశ్చర్యంగా అడిగాడు డాక్టర్.

"ఈవేళ్టి దినపత్రికలో మా వరీక్ష ఫలితాలు వున్నాయండి" వినిపించింది రిసీవరులో.

—వి. కృష్ణవేణి (చిత్తూరు)

# ప్రమాదాలు - ఫస్ట్ఎయిడ్ ౩

డాక్టర్ శ్రీరంగం

## ప్రమాదాలు - జాగ్రత్త

కనబడిన ప్రతీ వస్తువునీ నోటిలో పెట్టుకోడం, ఎక్కువగా ఒకటినుంచి నాలుగు సంవత్సరాల మధ్య వయస్సు పిల్లలలో వుంటుంది. అలా పిల్లలు నోటిలో పెట్టుకున్నా ప్రమాదం సంభవించని వస్తువుల్నే తల్లిదండ్రులు క్రింద ఉంచాలి. అలాంటివివాళ్ళు ఆడుకునే బొమ్మలూ, తినే పదార్థాలూ.

పిల్లలగురించి ఒకగదే ప్రత్యేకంగా ఉండాలంటే, అది చాలా మందికి వీలుపడదు. బీద కుటుంబీకులలో, పట్నవాసంలో ఉన్న మధ్య కుటుంబీకులలో వంట ఇల్లు మరి ఇంకోగదితో సరిపెట్టుకునే వాళ్ళు చాలామంది ఉంటారు.

వీళ్ళ ఇంట్లో పాప వయస్సు పిల్లలు ఎప్పుడూ వంటఇంట్లోనే ఉంటారు. దీనికి కారణం క్రింద ఉన్న వంట సామానూ, పోపు డబ్బాలూ, గిన్నెలూ. వీటితో పిల్లలు చాలా ఆకర్షింపబడుతూంటారు. ఇవే కాకుండా అక్కడే ఒక మూలకు, కిరసనాయిలు సీసాలూ, ఇంట్లో వాడుకునే డాక్టర్ల మందులూ కూడా ఉంటుంటాయి.

తల్లి వంట ప్రయత్నంలో కూర తరుగుతూనో, లేకపోతే మంటని పొగగొట్టంతో ఊదుతూ మండించే ప్రయత్నంలోనే ఉంటే వాళ్ళ చిన్నారి అన్నీ సవరిస్తూంటుంది చేతికి అందినది నోట్లో కుక్కుకుంటూంటుంది.

ఇలా జరగకుండా ఉండాలంటే సాధారణంగా అసలు క్రింద ఏం ఉండకూడదు. కాని చాలామంది ఆడవాళ్ళలో అది సాధ్యం కాదు. అంతంతపాటి ఆరోగ్యంగా ఉన్న గృహిణులు, ఓటికి మాటికి ప్రతిదానికీ లేచి తీసుకోవాలంటే, వాళ్ళకి కష్టంగా ఉంటుంది. అలా అని చెప్పి పిల్లల్ని అపాయాలకు గురి చేయలేంకదా !

అందుకే వీళ్ళు వంట ఇంటి గడపలకు అడ్డు అంటూ వేయించాలి. మూడుఅడుగుల ఎత్తులో ఉన్న చెక్క, గడపకు పూర్తిగా ఈ చివరనుంచి ఆ చివర వరకూ అవసరం వున్నప్పుడు సునాయాసంగా ఉంచి అవసరం తీరిన వెంటనే తీసేసే విధంగా వడ్రంగితో చేయించుకోవాలి దీన్నుంచి పిల్లలు వంట ఇంట్లోకి రాలేరు. రెండోది కళ్ళముందే ఉంటారు.

ఇదేకాకుండా పిల్లలు ప్రాకి ఆడుకునే స్థలాన్ని రోజూ రెండు పూటలా శుభ్రంగా తుడిచి, తరవాత తడిబట్టతో అద్ది, వాళ్ళకు అందుబాటులో ఏంలేకుండా చూసి తర్వాత వాళ్ళని ఒంటరిగా వదలాలి. అక్కడ కుర్చీలూ, స్టూల్‌లూ అసలు ఉండకూడదు. అలా ఉంచితే వాళ్ళు ఎక్కే ప్రయత్నంలో గాని, లేకపోతే దిగే ప్రయత్నంలోగాని పడిపోయి పళ్ళమధ్య నాలిక వచ్చి, నాలిక తెగడము, లేకపోతే పళ్ళు పెదాలలో గుచ్చుకుపోవడమో సంభవించవచ్చు. ఒక్కోసారి ఎముకలు విరగడం కూడా సంభవిస్తుంది.

సాధారణంగా ఇంటికీ ఇంట్లో వారికీ ఉపయోగపడ్తూ పిల్లలకి ప్రమాదాలు తెచ్చిపెట్టేవస్తువుల్ని ఈ క్రింది విధంగా విభజించవచ్చు.



## దిగులు

కామాక్షమ్మ భర్త పోయాడు. మీనాక్షి పరామర్శకు వచ్చింది.

"అన్నగారు పోయారని తెలిసి ఎంతో బాధపడ్డాను వదినా...." అంది.

"అవునమ్మా .. చచ్చే కష్టం వచ్చి పడింది నాకు. ఆయనగారు ఉరేసుకున్నా బాగుండేది. నా వజ్రపు ఉంగరంలో వజ్రం మింగిపోయారు" అంది దిగులుగా కామాక్షి.

—వి. కృష్ణవేణి (చిత్తూరు)

దండలువేసి అతన్ని కప్పేశారు. వారి అభిమానానికి రవీంద్ర కళ్ళలో నీళ్లు తిరిగాయి,

సాహిత్యానికి విలువేమీ తరిగిపోలేదు. ఒక మంచి రచయితకి ఈ సమాజంలో ఉన్నత స్థానం ఎప్పుడూ ఉంటుంది...........

తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు రవీంద్ర.

చివరగా రవీంద్ర రచించిన నాటకాన్ని ప్రేక్షకులఎదుట ప్రదర్శించారు కళామండలి సభ్యులు.

అంతటితో సన్మానసభ సమాప్తమైంది.

కళామండలి ప్రెసిడెంటు వెంకట్రావు రవీంద్రని కారులో ఇంటిదగ్గర దించి ఆయనకు థాంక్స్ చెప్పి వెళ్ళిపోయాడు.

మర్నాడు అన్ని పత్రికల్లో రవీంద్ర సన్మానానికి సంబంధించిన న్యూస్ వచ్చింది. కొన్ని పత్రికలో అతను మంత్రితో శాలువా కప్పించుకుంటున్న ఫొటో కూడా పడింది.

ఇంటిదగ్గర తీరుబడిగా సన్మాన సంచికలో తన గురించి పలువురు వ్రాసిన అభిప్రాయాలు చదివిన రవీంద్ర కళ్ళల్లో ఆనంద బాష్పాలు ఉబికాయి.

వీళ్ళకి తనంటే ఎంత అభిమానమో!....

* * *

కళామండలి ఆఫీసులో........

"సావనీర్ ప్రింటింగ్‌కి రెండు వేలు. సన్మానసభకి వెయ్యి మొత్తం మూడువేలు ఖర్చయింది. సావనీర్‌లో ప్రచురించిన ఎడ్వర్‌టైజ్‌మెంట్లకి మొత్తం పదిహేను వేలు వస్తుంది. అంటే పన్నెండు వేలు మిగిలినట్టు లెక్క. మనం ముగ్గురం నాలుగేసి వేలు తీసుకోవచ్చు. ...వచ్చేనెల ఎవరినైనా సంగీత విద్వాంసుడిని సన్మానిద్దాం...." అంటున్నాడు కళామండలి ప్రెసిడెంటు వెంకట్రావు చలపతి, గోవిందరావులతో. ❋

1. ఇంటి శుభ్రతకు వాడుకొనే మందులు.

ఇందులో క్రిమికీటక సంహారులూ, ఎలుకల మందూ దోమల మందూ, ఫినైలూ, సబ్బులూ, సున్నం, వగైరాలు.

2. ఇంటో విమనుష్యులు వాడే మందులు.

ఐరన్ టానిక్కులూ, నిద్ర మాత్రలూ, తలనొప్పి బిళ్ళలూ, నల్లమందు, ఆవదం వగైరాలు

3. పూతకు వాడే లేపనాలు.

కర్పూరానికి సంబంధించిన పనిముట్లు, ఆయిల్ ఆఫ్ వింటర్ గ్రీన్ వగైరాలు.

4. కళ్ళ మందులూ, నైట్ షేడ్ పెయింటులూ.

ఈ పైన చెప్పిన వాటి నుంచి వాతబడే వారు చిన్న పిల్లలు మాత్రమే కాదు ముసలి వాళ్ళు కూడా.

ముసలివాళ్ళలో దృష్టి లోపం వలనగాని, మతిస్థిమితం సరిగా లేకగాని, ముక్కుకి వాసనా, నోటికి రుచీ పోగొట్టుగొని గాని, వీళ్ళు చాలామటుకు ఖాళీగా కూడా లేక ఇవీ అవీ ఎత్తి పెడుతూ తినేపదార్థం అనుకుని తినకూడనివి తిని అవస్థలు తెచ్చుకుంటారు.

ఈ తినే పదార్థాల వల్లే కాకుండా, వొంటరిగా ముఖ్యంగా మధ్య కుటుంబీకులలోనో, లేక పోతే కొడుకులూ కూతుళ్ళకూ దూరంగా ఉండే వయోవృద్ధుల




లోనో, కార్బన్ మోనాక్సైడ్ గాస్ నుంచి అపాయం సంభవిస్తూంటుంది.

వీళ్ళు వంట ప్రయత్నానికో, నీళ్ళు కాచుకోవెందుకో, లేకపోతే టీ, కాఫీ కోసమో కుంపటి వెలిగిస్తూంటారు.

వానా కాలంలో కర్రలు గాని, బొగ్గులుగాని కొద్దిగా తడిగా ఉండటం వలన అంటించగానే కర్రలుగాని బొగ్గులుగాని పూర్తిగా అంటుకోక అంటుకోక పొగ వస్తూ వుంటుంది

వీళ్ళు ఉండే లక్కా పిడత లాంటి ఇళ్ళకు సరిగా కిటికీలు, వెంటిలేటర్లూ లేకపోవటం వలన పొగ వెంటనే పోయే ఆస్కారం ఉండదు.

దృఢమైన ఊపిరితిత్తులు లేక పోవడం వలన, లేక ఇతరత్రా అనారోగ్యకారణాల వలన వీళ్ళ వైటల్ కెపాసిటీ క్షీణించి ఉంటుంది.

వీళ్ళు పొగని పోగొట్టాలనీ, మంట బాగా రాజుకొనేటట్టు చేయాలనీ పొగగొట్టం తీసుకుని ఊదుతూ ఉంటారు.

పొగతో నిండిపోయిన ఆ స్థలంలోని పొగని పీలుస్తూ, ఆక్సిజన్ ఆ స్థలంలో లోపించిన కారణంగా పొగలోని కార్బన్ మోనాక్సైడ్ కారణంగా వీళ్ళు స్పృహ పోగొట్టుకుంటారు.

ఇలా సరిగా లేని వంట చెరుకు నుంచి వీలలుకూడా ప్రమాదాలకు గురి అయే అవకాశం వుంది.

అందుకే కర్రలూ, బొగ్గులూ వెలిగించే స్థలంలో పొగ వెంటనే పోయేందుకు కిటికీలూ, వెంటిలేటర్లు, ద్వారాలూ తెరచి వుంచాలి.

చిన్న పిల్లలనీ వృద్ధులనీ పొగకు దూరంగా ఉంచడంవలించి ప్రమాదాల నించి తప్పించిన వాళ్ళము అవుతాము. ❋